తెలుగు దినపత్రిక
# సిద్ధిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను
తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను
ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి
ఫోన్ : 9866338848
www.siddipetpower.com

ఆదివారం 23-02-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 36 వెల : 06 రూ

## ఒకరు కమలం పువ్వు, ఒకరు గులాబీ పువ్వు

### ప్రజల చెవిలో పెట్టి మోసం చేస్తున్నారు




సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఉమ్మడి మెదక్ కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవడం ఖాయమని మంత్రి కొండా సురేఖ అన్నారు.సిద్దిపేట పట్టణంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా దేవాదయక మంత్రి కొండా సురేఖ,మైనంపల్లి హన్మంతరావు, అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అమెరికా కు పారిపోయే పరిస్థితి ఉంది.బీఆర్ఎస్ తరపున అభ్యర్థి పెట్టలేదు, బీఆర్ఎస్ బీజేకి క్రాస్ ఓట్టింగ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.మొన్న బడ్జెట్ లో తెలంగాణ కు ఒక్క రూపాయి కూడా తేలేదు, గాడిద గుడ్డు తప్ప ఏమీ తేలేదు.8 మంది ఎంపీలు ఉండి కూడా ఒక్క రూపాయి తేలేదు.బీజేపీ అభ్యర్థి వ్యాపారి ,రాజకీయం తెలియదు.ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి నరేందర్ రెడ్డి రానున్న 3 రోజులు నాయకులు, కార్యకర్తలు కష్ట పడి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అద్దంకి దయాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే ఎం జరుగుతుందో మీకు తెలుసు.5 సంవత్సరం కాలం లో 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం.కేసీఆర్ కాకా ఫోమ్ హౌస్ లో.పడుకొని ,బీజేపీ కి మద్దత్తు తెలుపుతున్నారు బీఆర్ఎస్ నాయకులు.2028 లో సిద్దిపేట కాంగ్రెస్ కైవసం చేసుకుంటుంది.300 పైగా ఇంటర్నేషనల్ స్కూల్ రబోతున్నాయి.కాంగ్రెస్ నేతలు పైన బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు, 10 సంవత్సరం లు అవినీతి చేసిన కేసీఆర్ మీద ఎందుకు మాట్లాడటం లేదు.బీజేపీ, బీఆర్ఎస్ నేతల ఆటలు కట్టించాలి..తెలంగాణ ప్రజలు చెవిలో ఒకరు కమలం పువ్వు, ఒకరు గులాబీ పువ్వు పెట్టి మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.కాంగ్రెస్ నాయకులు ఉత్సాహం చూస్తుంటే నాకు ఆనందంగా ఉంది.నేను గెలిస్తే ప్రవైట్ ఉపాద్యాయులు లకు 3 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెపిస్తాను,కనీస వేతనాలు ఇచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.పట్టభద్రుల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రయత్నాలు చేస్తాను.




## విద్యా వ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారింది



సిద్దిపేట పవర్ దినపత్రిక: విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపార ధోరణితో నడవడం తనను తీవ్రంగా కలిసి వేస్తుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్. సుహాసిని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికలు మూడు పువ్వులు ఆరు కాయలుగా పూర్తిగా డబ్బు ప్రవాహంతో కొనసాగుతున్నాయన్నారు. 30 సంవత్సరాల తన అనుభవంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సాదాసీదాగా కొనసాగేవి కానీ ఇప్పుడు రాజకీయ రంగు పూలుముకున్నాయని ఆరోపించారు. విద్యను కార్పొరేటీకరణ చేసిన సంస్థల అధినేతలు ఎమ్మెల్సీగా గెలిచి విద్యా వ్యవస్థను ఎలా కాపాడగలుగుతారని ప్రశ్నించారు. ఉపాధ్యాయులందరికీ నగదు రహిత చికిత్సలు, ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యేక స్కీం ఉపాధ్యాయులకు అవసరం ఉందన్నారు. తనను ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. పెట్టుబడిదారుల, కార్పొరేట్ సంస్థల అధినేత ప్రలోభాలకు గురికాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై స్పందించిన రేవంత్ రెడ్డి

- టన్నెల్ ప్రమాదంపై రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశం




ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. టన్నెల్ పైకప్పు కూలిన ఘటనపై ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, అగ్నిమాపక శాఖ, హైడ్రా, నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఘటనాస్థలికి చేరుకున్నారు. మంత్రి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, అధికారులు ఉన్నారు.ప్రమాద ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలన్నారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి పూర్తి బాధ్యత రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సుంకిశాల ఘటన మరువక ముందే మరో దుర్ఘటన జరగడం ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పై పారదర్శకంగా విచారణ జరిపించాలని అన్నారు.

## నిరుపేద మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



సిద్ధిపేట పవర్ దినపత్రిక: నంగునూరు గ్రామ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన అల్లెపు మైసవ్వ, గత వారం అనారోగ్యంతో మృతి చెందినది, విషయం తెలుసుకున్న నంగునూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీమతి చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి గౌరవ మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తెలపగా ఆదేశాల మేరకు శ్రీమతి మమతా జయపాల్ రెడ్డి , మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి 50% లో బియ్యం అందజేశారు, విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగువారు, ఎమ్మెల్యే హరీష్ రావుకీ, మాజీ సర్పంచ్ మమత జయపాల్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో నాయకులు దేవులపల్లి కనకయ్య, అల్లెపు శ్రీనివాస్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సర్వే పకడ్బందీగా చేశాం.. డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్, బిసి సర్వే పకడ్బందీగా జరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క . ఫైనల్ గా బీసీ జనాభా 56 శాతమని, కేటీఆర్ లాంటి వాళ్ళు సర్వేలో పాల్గొనలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భట్టి తో పాటు , పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బీసీ కులగణన, 42శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఛాలెంజ్ గా తెలంగాణ ప్రభుత్వం సర్వే చేసిందని, ఎవరికి సందేహం అవసరం లేదన్నారు ఇంత బాగా సర్వే చేస్తే కూడా రాజకీయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మనం ఇంత చేసినా కొందరు రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమాజం రాజకీయ ప్రేరేపితం కాబట్టి అంటుంటారని, బీఆర్ఎస్.. బీజేపీ బాగోలేదు అని చెప్పడంతో బీసీలకు లబ్ధి చేయొద్దు అని ఆలోచనతో.. అందుకే బాగోలేదు అంటున్నారన్నారు.



**సర్వే మనకు టార్చ్ లాంటిది:**

ఇది మనకు టార్చ్ లాంటిదని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. దాన్ని అందుకుని ముందుకు పోవాలని, సీఎం రేవంత్ నీ అభినందిస్తున్నామన్నారు. సామాజిక సర్వే చేస్తే వచ్చే ఇబ్బందులు ఉంటాయని, కానీ రేవంత్ రాహుల్ గాంధీ అజెండానే నా అజెండా అని చెప్పారన్నారు. చాలా స్పష్టంగా ఉన్నారు సీఎం అని, సామాజిక న్యాయం చేయడానికి అవకాశం వచ్చింది అని చెప్పారు . బీఆర్ఎస్. బీజేపీ కుట్ర చేస్తున్నాయని, బీసీలకు ఆ ఫలాలు అందొద్దు అని వారి ఆలోచన అని ఆయన విమర్శించారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం



సిద్ధిపేట పవర్ దినపత్రిక: స్వయం సహాయక సంఘ సభ్యులందరికి నిర్దేశించిన బ్యాంకు లింకేజి రుణాలను సకాలములో అందించి ఉపాధులు పెంచాలని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు.శనివారము సిద్ధిపేట కల్లెక్టరేట్ లో జరిగిన జిల్లా స్థాయి సెర్ప్ మరియు మెప్మా ఉద్యోగుల సమీక్ష సమావేశానికి హాజరై యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను, ఇందిరా మహిళా శక్తి-ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లను, పాడి పశువుల కొనుగోలు యూనిట్స్ ను, యునిఫారం స్టిచింగ్ పై మండల స్థాయి ఎ.పి.యం, సి.సి లను రివ్యూ చేయడం జరిగింది. 2024-25 ఆర్థిక సం,, లో రూ,, 895.61 కోట్ల యస్.హెచ్.జి బ్యాంకు లింకేజి రుణాలను



అందించవలసి ఉండగా రూ,, 831.98 కోట్ల రుణాలను అందించడం జరిగిందని మిగిలిన రూ,, 63.62 కోట్ల బ్యాంకు లింకేజి రుణాలను మార్చ్,7 లోపు అందించి అన్ని మండలాలు 100% టార్గెట్ పూర్తి చేయాలనీ ఆదేశిస్తూ, మెప్మా ఉద్యోగులు కూడా తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అలాగే యన్.పి.ఎ ఉన్న యస్.హెచ్.జి లకు యం.సి.పి లు చేయకూడదని తెలుపడం జరిగింది మరియు టి.జి.బి బ్యాంకు పరిధిలో చాలా కాలంగా యం.సి.పి లు పెండింగ్ ఉన్నందున సత్వర చర్యలు తీసుకోవలసినదిగా యల్.డి.యం కు సూచించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో ప్రత్యేక చొరవ చూపి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ గ్రౌన్డింగ్ జరిగేలా చూడాలని, పాడి పశువుల యూనిట్ ల గ్రౌన్డింగ్ ను వచ్చే సమీక్ష సమావేశము లోపు పూర్తి చేయాలని ఎ.పి.యం స్త్రీ నిధి స్టాఫ్ ను ఆదేశించడం జరిగింది. డి.ఆర్.డి.ఓ జయదేవ్ ఆర్య మాట్లాడుతూ బ్యాంకు లింకేజి ను జిల్లా లో మొదరి వరుస లో ఉంచడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, బ్యాంకు లో సబ్మిట్ చేసిన ప్రతి యం.సి.పి సాంక్షన్ జరిగేల చూడాలని తెలిపారు. గత సంవత్సరం విద్యార్థులకు యునిఫార్మ్ సకాలములో అందించి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి స్వయం సహాయక సంఘాలు మంచి పేరును పొందాయని, అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా సకాలములో విద్యార్థులకు స్కూల్ యునిఫార్మ్ స్టిచింగ్ చేసిన అందించడానికి తరగతుల వారిగా కొలతలు తీసుకొని రిపోర్ట్ అందిచాలని తెలిపినారు.ఈ కార్యక్రమములో యల్.డి.యం హరి బాబు , పి.డి-డి.యం.సి కె,హనుమంత రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ టి.మధుసూదన్, డి.పి.యమ్స్, ఎ.పి.యమ్స్, సి.సి లు, టి.యం.సి లు తదితరులు పాల్గొన్నారు.

# అచ్చోసిన ఆంబోతులా రంకెలు మానండి రేవంత్ కు కెటిఆర్ హితవు



హైదరాబాద్ , రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అచ్చోసిన ఆంబోతు మాదిరి రంకెలు వేయటం మానుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితవు పలికారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్. తెలంగాణ ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. సభ సాక్షిగా నాలుగు కోట్ల ప్రజల ముందు సీఎం రేవంత్ బట్టలు విప్పుతామని హెచ్చరించారు. తెలంగాణ భవన్ లో ఆయన నేడు మ మీడియాతో మాట్లాడుతూ, పాలన చేతకాని సన్యాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విరుచుకుపడ్డారు. సొంత రాష్ట్రాన్ని క్యాన్సర్తో పోల్చిన భావదారిద్ర్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ దుయ్యబట్టారు.

**భట్టికి కెటిఆర్ థ్యాంక్స్..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ఆర్థికస్థితిపై ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసిన సమగ్రమైన నివేదికను రేవంత్ చదువుకోవాలని సూచించారు. ఆర్థిక విషయాలలో పాపం భట్టి విక్రమార్క అమాయకంగా ఇరుక్కున్నారని ఆయన ఉద్యోగం ఉంటదో.. పోతుందో? అని అనుమానం వ్యక్తం చేశారు. అప్పులకు వడ్డీ రేవంత్ 6వేల 500 కోట్లు అంటున్నారని.. భట్టి 2 వేల 200 కోట్లు అంటున్నారని తెలిపారు. వాస్తవాలన రేవంత్ ఇప్పటికే గ్రహించకుండా అబద్దాలతోనే యావత్ తెలంగాణను బద్నామ్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ దివాలా తీసిందని గత 15 నెలలుగా కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి తెలంగాణ పరువును గంగలో కలుపుతున్నారన్నారు. కాళేశ్వరంపై కొంతమంది సన్యాసులు చెత్తవాగుడు బంద్ చేయాలని అన్నారు.

**కెసిఆర్ ను విమర్శించడం మానకుంటే**

సంపద సృష్టించటంలో కేసీఆర్ ప్రభుత్వం అద్భుతంగా పనిచేసిందన్నారు. రేవంత్ రెడ్డి యాక్సిడెంటల్ సీఎం అంటూ వ్యాఖ్యలు చేశారు. సిగ్గు.. మానం లేని మూర?పు ముఖ్యమంత్రి అని విమర్శించారు. కేసీఆర్ను దూషించటం మానుకోకుంటే రేవంత్ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఢిల్లీ పార్టీలకు తెలంగాణను పరిపాలించుట చేదకాదని తేలిందన్నారు. కేంద్రం ఇచ్చే దానికంటే కేంద్రానికి పన్నుల రూపంలో తెలంగాణ ఇచ్చేది ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఒక్క హామీ కూడా అమలు చేయకుండా అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రాతో రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్కు వెన్నుపోటు పొడిచారన్నారు. నీళ్ళు ఇచ్చుడు చేతకాకుంటే క్రాప్ హాలిడే ప్రకటించాలని మాజీమంత్రి డిమాండ్ చేశారు.

**బండిపై ఫైర్..**

కేంద్రమంత్రి బండి సంజయ్పై కూడా కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలబడుతున్నారన్నారు. రేవంత్, సంజయ్లు ఆర్ఎస్ బ్రదర్స్ అని మార్కెట్లో చెప్పుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్ అవినీతిపై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. బిల్డర్స్ దగ్గర స్క్వేర్ ఫీట్కు రేవంత్ రెడ్డి 150 రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాహుల్, మోదీ కులంతో ప్రజలకు ఏంటి లాభం అని ప్రశ్నించారు. అమృత్ టెండర్లు, పొంగులేటి ఇంటిపై ఈడీ రైడ్స్ ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కుంగితే మేఘా కృష్ణారెడ్డిని రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారని నిలదీశారు. కృష్ణజాలల దోపిడీ విషయంలో అసెంబ్లీలో ఎండగడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు

**రేవంత్ రెడ్డి చేతకానితనంతోనే నీళ్ల కరవు**

నీళ్లు ఉంటేనే పంటలు వేసుకోండన్న రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి వ్యాఖ్యలకు బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. ముందుచూపు లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వచ్చిన కరవు.. అసమర్థ కాంగ్రెస్ సర్కారు తెచ్చిన కరవు అంటూ ఎక్స్ వేదికగా చురకలు అంటించారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును ఏడాదికాలంగా ఎండబెట్టి, రిజర్వాయర్లు పండబెట్టడం వల్లే రాష్ట్రంలో భూగర్భజలాలు అడుగంటిపోయాయన్నది వాస్తవం అన్నారు. రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ గా ఉంటూ ఉన్న వాస్తవాలు చెప్పాల్సింది పోయి.. వాటిని కప్పిపుచ్చి ఫిబ్రవరిలోనే ఎండలు ముదరడం వల్ల భూగర్భజలాలు పడిపోయాయనడం దారుణం అంటూ కొదండరెడ్డి పై ఫైర్ అయ్యారు కేటీఆర్.

# మాతమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ మహంకాళీ సహిత మాతమ్మ మొదటి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య ఈ సందర్భంగా రెడ్డి సంఘం వారు వంగ రాజేశ్వర్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి ఫోటో శాలువాతో సత్కరించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరినట్టు తెలిపారు ఘనంగా శ్రీ మహంకాళి మాతమ్మ వార్షికోత్సవం నిర్వహించిన రెడ్డి సంఘం వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యాదవులు మల్లన్న గుడికి మర్యాపూర్వకంగా ఆహ్వానించగా మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏలా కృష్ణా, మాజీ సర్పంచ్ మల్యాల నర్సింలు, ఆలయ కమిటీ అధ్యక్షులు రజినీకర్ రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నారం రెడ్డి, రాజీ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, చేర్యాల రాజు,రాజేందర్, పర్శరములు తదితరులు పాల్గొన్నారు.

# రేపు గురుకుల ఎంట్రన్స్ టెస్ట్

- లక్షన్నరకు పైగా అప్లికేషన్లు
- ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలి
- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ - మంత్రి పొన్నం ప్రభాకర్




సిద్ధిపేట పవర్ దినపత్రిక: రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదు నుంచి 9వ తరగతిలో ప్రవేశాల కోసం రేపు ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కోసం మొత్తం 1,67,708 అప్లికేషన్లు వచ్చాయి. 643 ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 51,968 సీట్లు ఉండగా, ఇందులో కేవలం ఐదో తరగతిలో అడ్మిషన్ల కోసమే 88,824 అప్లికేషన్లు, 6వ తరగతి ఎంట్రన్స్ కోసం 32,672 అప్లికేషన్లు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అప్లికేషన్ పెట్టుకున్న విద్యార్థులంతా తప్పనిసరిగా ఎంట్రన్స్ టెస్ట్ రాయాలని గురుకులాలకు ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని నాణ్యమైన విద్య తో పాటు మెస్ ఛార్జీలు పెంచిందని పేర్కొన్నారు.రేపు జరిగే గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ విద్యార్థులంతా ప్రశాంతత వాతావరణం లో రాయాలని అందరికీ ఆల్ ది బెస్ట్ చెప్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మహాశివరాత్రి సందర్భంగా 3,000 ప్రత్యేక బస్సులు

- వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు
- శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444




ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను సవరించిన ప్రభుత్వం. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ ఈ నెల 24 నుండి నుంచి 28వ తేదీ వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు మూడు వేల ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది.శ్రీశైలానికి 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, వేములవాడకు 51 బస్సులతో పాటు అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది.హైదరాబాద్లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఆయా ప్రాంతాల్లో షామియానాలు, కుర్చీలు, తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించింది.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం శివరాత్రికి నడిచే ప్రత్యేక బస్సుల్లో ధరలను 50 శాతం మేర సవరించింది. రెగ్యులర్ సర్వీసుల టిక్కెట్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదు. 24 నుండి 28వ తేదీ వరకు నడిచే ప్రత్యేక బస్సుల్లో సవరించిన ఛార్జీలు అమలవుతాయి